ఎన్నికల విధులను

నిజాయతీగా నిర్వహించాలి

■ కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి, మార్చి 16 : పార్లమెంట్ ఎన్నికల్లో అధికారులు తమ విధులను నిజాయతీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ అన్నారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో నోడల్ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఎన్నికల వ్యయ వివరాల నమోదు, కోడ్ ఉల్లంఘనలపై తీసుకోవాల్సిన చర్యలపై నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన కూడదని స్పష్టం చేశారు. గోడలపై ఉన్న రాజకీయ పార్టీల వాల్ పోస్టర్లు, కటౌట్లు తొలగించాలని చెప్పారు. సీ విజిల్ యాప్ 1950 టోల్ ఫ్రీ నంబర్ ఇతర మార్గాల ద్వారా వచ్చే సమాచారాన్నిబట్టి ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, నగదు సరఫరా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో నోడల్ అధికారులు రాజారాం, బావయ్య, మురళీకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్, రఘునాథ్, ఏవో మసూర్ అహ్మద్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం

కామారెడ్డి/భిక్కనూరు, మార్చి 16 : పద్మశాలీ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకుగాను సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి జిల్లా కేంద్రంలోని కొండబాపూజీ విగ్రహం వద్ద పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో శనివారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు ఊరేని సందీప్, సబ్బని శంకర్, సామల శిలాసాగర్, బొమ్మెర భూమేశ్, బోగ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. భిక్కనూరు మండలం జంగంపల్లిలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేసినందుకుగాను క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నరేశ, మాజీ సర్పంచ్ నర్సింహులు యాదవ్, సీనియర్ నాయకులు సత్యం, ప్రకాశ్‌గౌడ్, వివిధ మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన ర్యాలీ

కామారెడ్డి రూరల్, మార్చి 16 : కామారెడ్డి మండలం క్యాసంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి పంచాయతీ వరకు సైబర్ నేరాలపై అవగాహన ర్యాలీని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీత, ఉపాధ్యాయులు నరసింహారావు, సదాశివుడు, తాడ్వాయి శ్రీనివాస్, అఖిల్ హుస్సేన్, సురేందర్, మహేశ్‌గౌడ్, అజ్జూ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్టు రాజకీయ కుట్రే..

■ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్
■ కవిత అరెస్టుకు నిరసనగా బీఆర్ఎస్ నాయకుల ధర్నా
■ కేంద్ర ప్రభుత్వం, మోదీ దిష్టిబొమ్మల దహనం

ఎల్లారెడ్డి రూరల్, మార్చి 16: ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ రాజకీయ కుట్రేనని, కోర్టుపై తనకు పూర్తి నమ్మకం ఉన్నదని, ఎమ్మెల్సీ కవిత త్వర లో విడుదల అవుతుందని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కవిత అరెస్ట్‌పై ఎల్లారెడ్డిలోని తెలంగాణతల్లి ప్రాంగణం వద్ద శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈడీని గుప్పిట్లో పెట్టుకున్న మోదీ ఎన్నికల ముందు ఎమ్మెల్సీ కవితను అరెస్ట్‌చేసి రాజకీయకుట్రకు తెరలేపారన్నారు. మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఉద్యమాల పార్టీ బీఆర్ఎస్‌కు కేసులు కొత్తవే మీ కాదని, మోదీ తాటాకు చప్పుళ్లకు ఎవ్వ రూ భయపడరని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఈ సందర్భంగా ప్రతిఒక్కరూ మద్దతుగా నిలువాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, జడ్పీటీసీ ఊషాగౌడ్, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు జలంధర్‌రెడ్డి, సతీశ్‌కుమార్, నాయకులు శ్రావణ్ కుమార్, ఇమ్రాన్, శ్రీనునాయక్, అశోక్‌రెడ్డి, కపిల్‌రెడ్డి, పాల్దె నారాయణ, నాగం రాజయ్య, రఘువీర్‌గౌడ్, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

మోదీ దిష్టిబొమ్మ దహనం

నిజాంసాగర్/బాన్సువాడ/నస్రుల్లాబాద్, మార్చి16 : ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా మహ్మద్‌నగర్‌లో బీఆర్ఎస్ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మతో బోధన్ – హైదరాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించారు. అనంతరం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో గున్కుల్ సొసైటీ చైర్మన్ వాజిద్‌అలీ, సీడీసీ మాజీ చైర్మన్ గంగారెడ్డి, మాజీ సర్పంచులు లక్ష్మీనారాయణ, లక్ష్మారెడ్డి, అప్జల్, రాములు, నాయకులు విఠ ల్, జీవన్, దఫేదార్ విజయ్, సాయిలు, మైత్రీ సాయాగౌడ్ పాల్గొన్నారు. బాన్సువాడ, నస్రుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లో మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి సూచన మేరకు ప్రధాని మోదీ దిష్టిబొమ్మలను దహనం చేశా రు. బాన్సువాడ పట్టణశాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలోని ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. మోదీ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ గంగాధర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ నర్సింహులు, సొసైటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. నస్రుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లో ప్రధాని మోదీ దిష్టిబొమ్మలను దహనం చేసి ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ రఘు, ఎంపీటీసీ సభ్యుడు సందీప్, మండల యూత్ అధ్యక్షుడు శశికాం త్, నాయకులు కంది మల్లేశ్, మహేశ్, మైశాగౌడ్, కలీల్, సాయిలు, నర్సింహులుగౌడ్ పాల్గొన్నారు.

బాన్సువాడ లో అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

మహ్మద్‌నగర్ మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, బీర్కూర్‌లో రోడ్డుపై ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

బీజేపీ ప్రభుత్వానికి కాలం చెల్లింది..

■ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

బిచ్కుంద, మార్చి16: బీజేపీ ప్రభుత్వానికి కాలం చెల్లిందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే అన్నారు. ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను శనివారం బిచ్కుందలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలనే కుట్రతో కవితను అరెస్టు చేశారని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు నాల్చర్ రాజు, సొసైటీ చైర్మన్ నాల్చర్ బాలు, వైస్ చైర్మన్ యాదవ్, రైతు బంధు సమి తి మండల కన్వీనర్ బస్వరాజ్‌పటేల్, జుక్కల్ మండల నాయకులు నీలూపటేల్, బొల్లి గంగాధర్, డాక్టర్ రాజు, మైపతి హన్మాండ్లు, శ్రీనివాస్, ఖలీంపటుల్, చేతన్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 4,927 కేసుల పరిష్కారం

కామారెడ్డి, మార్చి 16 : లోక్ అదాలత్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా న్యాయమూర్తి శ్రీదేవి అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయస్థానంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లోక్ అదాలత్‌లో సివిల్ దావాలు, రాజీపడదగిన క్రిమినల్ నేరాల్లో ఇరుపక్షాల ఆమోదం మేరకు రాజీ పద్ధతిన కేసుల పరిష్కారానికి చట్ట అనుమతులు ఉన్నాయని అన్నారు. లోక్ అదాలత్‌లో 4,927 కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. ఇందులో 23 సివిల్, 4,895 క్రిమినల్, 9 ప్రిలిటిగేషన్ కేసులు పరిష్కరించ బడ్డాయని అన్నారు. కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్, జూనియర్ సివిల్ జడ్జి సుధాకర్, అడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ దీక్ష, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజగోపాల్‌గౌడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్, న్యాయసేవ అధికార సంస్థ సూపరింటెండెంట్ చంద్రసేనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా న్యాయమూర్తి శ్రీదేవి

మాందాపూర్ పాఠశాలపై

దుష్ప్రచారం తగదు

విలేకరుల సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు

మాట్లాడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు

బీబీపేట్, మార్చి 16: మాస్ కాపీయింగ్ పేరిట మందాపూర్ పాఠశాలపై దుష్ప్రచారం చేయడం తగదని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అన్నారు. మండలంలోని మాందాపూర్ గ్రామంలో వారు శనివారం విలేకరులతో మాట్లాడారు. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలపై భిక్కనూర్ మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన కొందరు రెండు రోజులుగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాలపై దుష్ప్రచారం చేయడంతో పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు మానసిక వేదనకు గురువుతున్నారని తెలిపారు. వెంటనే తప్పుడు ప్రచారం మానుకోవాలని వారు కోరారు.

పుస్తె, మెట్టెలు పంపిణీ

మాచారెడ్డి, మార్చి 16 : మండలంలోని ఘన్‌పూర్ గ్రామానికి చెందిన సుద్దాల హన్మాండ్లు కుమార్తె వివాహానికి శ్రీలక్ష్మీ నర్సింహా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ముత్యాల నర్సింహారెడ్డి పుస్తే, మెట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదలకు చేయూతనివ్వడమే ట్రస్టు ముఖ్య ఉద్దేశమని అన్నారు. కార్యక్రమంలో నవీన్‌రెడ్డి, కిషన్‌గౌడ్, రాజిరెడ్డి, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరు మండలంలోని టీయూ సౌత్ క్యాంపస్ జియో ఇన్ఫర్మేషన్ విభాగం విద్యార్థులు హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఉన్న ట్రిపుల్ ఐటీని శనివారం సందర్శించారు. ఆర్ అండ్ డీ ఇంటర్ కనెక్ట్ – 2024 భాగంగా నూతన ఆవిష్కరణలు, పరిశోధనలు ఏ విధంగా నిర్వహిస్తున్నారు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి వివిధ విషయాలను తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్, ప్రతిజ్ఞ నారాయణ గుప్తా, విద్యార్థులు పాల్గొన్నారు.

భిక్కనూరు, మార్చి16:

పోషకాహారంపై జాగ్రత్తలు పాటించాలి

బాన్సువాడ టౌన్, మార్చి 16 : తల్లిదండ్రులు, బాలింతలు చిన్నారుల సంరక్షణ, పోషకాహారంపై జాగ్రత్తలు పాటించాలని యూనిసెఫ్ రాష్ట్ర అధికారి హర్‌ప్రీత్ సింగ్ అన్నారు. బాన్సువాడ పట్టణం ఏడో అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం ఆమె సందర్శించారు. కార్యక్రమంలో యూనిసెఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ బాలాజీ, ప్రసాద్, సీడీపీవో కళావతి, సూపర్‌వైజర్ సౌభాగ్య, పోషణ్ అభియాన్ ఇన్‌చార్జి నౌజీన్ తదితరులు పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారంతోపాటు విద్యా బుద్ధులు నేర్పించాలని బాన్సువాడ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సౌభాగ్య అన్నారు. బాన్సువాడలోని ఐదో అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ్‌బీ.. పడాయిబీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ మహాదేవి, బాలమణి, స్వరూప, అరుణ, జయపాల, బాలింతలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన

కామారెడ్డి, మార్చి 16 : జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో వన్ కార్డు బిజినెస్ సొల్యూషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు మెగా హెల్త్ చెకప్ క్యాంపు శనివారం నిర్వహించారు. సుమారు 200 మంది సిబ్బందికి వైద్య పరీక్షలు చేశారు. అనంతరం ఆర్టీసీ సిబ్బందికి ఉచితంగా డిస్కౌంట్ కార్డును అందజేశారు. వన్ కార్డు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉచితంగా డిస్కౌంట్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ ఇందిర, వైద్యులు పుట్ట మల్లికార్జున్, పుట్ట భవాని, అభిషేక్‌రెడ్డి, డిపో అసిస్టెంట్ మెకానికల్ వసుంధర, లింగమూర్తి, వన్ కార్డు ప్రతినిధులు రవి, రమ్య, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

మాందాపూర్‌లో వైద్య శిబిరం

బీబీపేట్, మార్చి 16 : మండలంలోని మాందాపూర్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఎంఎంయూ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం ఏర్పాటు చేశారు. 128 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఎంపీడీవో పూర్ణ చంద్రోదయకుమార్, వైద్య శిబిరం కో–ఆర్డినేటర్ డాక్టర్ విక్రమ్, రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ నాగరాజ్‌గౌడ్, జిల్లా కోశాధికారి దస్తీరాం, డివిజన్ మెంబర్ వినోద్ కుమార్, రెడ్ క్రాస్ మండల చైర్మన్ నాగేశ్వర్, పంచాయతీ కార్యదర్శి నవీన్, రెడ్ క్రాస్ సొసైటీ మండల వైస్ చైర్మన్ స్వామి, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పథకాలను ప్రజలకు అందేలా కృషి చేయాలి

దోమకొండ, మార్చి 16: ప్రభుత్వ ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజలకు అందేలా అధికారులు కృషి చేయాలని జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసి ప్రజాపాలన నమోదు కౌంటర్‌ను పరిశీలించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత్‌రెడ్డి, టౌన్ అధ్యక్షులు సీతారాం మదు,రాములు, గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

కామారెడ్డి రూరల్, మార్చి 16 : కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని విజ్ఞాన్ దివ్యాంగుల సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిప్ప దుర్గాప్రసాద్ అన్నారు. రూ.ఆరు వేల పెన్షన్ పెంపు, ఉచిత బస్సు ప్రయాణం, బ్యాక్‌లాగ్, ఉన్నత ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, 2016 దివ్యాంగుల చట్టం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు

అసెంబ్లీ కన్వీనర్‌గా శ్రీనివాస్‌గుప్తా

బాన్సువాడ, మార్చి 16 : బీజేపీ బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా పట్టణానికి చెందిన గుడుగుట్ల శ్రీనివాస్‌గుప్తాను పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తార ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు.

లోక్ అదాలత్‌లోనే కేసుల పరిష్కారం

లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్న న్యాయమూర్తి హారిక

ఎల్లారెడ్డి, మార్చి 16: జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం ఎల్లారెడ్డి కోర్టులో 775 కేసులను పరిష్కరించినట్లు న్యాయమూర్తి హారిక తెలిపారు. కోర్టు పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన వివిధ కేసులకు రాజీ మార్గంలో పరిష్కారం లభించిందని పేర్కొన్నారు. ఐపీసీకి సంబంధించి 60, ఎక్సైజ్ శాఖకు చెందిన 31, అడ్మిన్‌కు సంబంధించి 23, ఎస్‌టీసీకి చెందిన 652 కేసులతోపాటు మరికొన్నింటికి లోక్ అదాలత్‌లో పరిష్కారం లభించిందన్నారు. కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, పోలీసు, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

రామారెడ్డి, మార్చి 16: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో ప్రోత్సాహకాలను శనివారం అందజేశారు. కళాశాలలోని మొత్తం 23 మంది విద్యార్థులకు రూ.పది వేల చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయగా.. అందుకు సంబంధించిన పత్రాలను కాలేజీ ప్రిన్సిపాల్ మధుశ్రీవాత్సవ, అధ్యాపకులు, చైతన్య కలిసి విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలక్ష రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.2.24 లక్షలకు తైబజార్ వేలం

నిజాంసాగర్, మార్చి16: నిజాంసాగర్ గ్రామ పంచాయతీలో ప్రత్యేకాధికారి, తహసీల్దార్ భిక్షపతి ఆధ్వర్యంలో శనివారం తైబజార్ వేలం నిర్వహించారు. పిట్లం గ్రామానికి చెందిన హన్మాండ్లుకు రూ.2.24లక్షలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో కార్యదర్శి బలరాముడు, కారోబర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం

నిజాంసాగర్, మార్చి16: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన జుక్కల్ మండల స్థాయి ప్రతిభ పోటీల్లో విజేతలకు శనివారం బహుమతులను ప్రదానం చేశారు. మొదటి స్థానంలో కేజీబీవీ విద్యార్థిని శ్రద్ధ, రెండో స్థానంలో పెద్ద ఎర్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి ప్రకాశ్, మూడో స్థానంలో జుక్కల్ జడ్పీహెచ్ఎస్ సిద్దార్థ నిలవగా వారికి బహుమతులతోపాటు ప్రశంసాపత్రాలను అందజేశారు.

కేసీఆర్‌కు నమ్మకద్రోహం చేసిన బీబీ పాటిల్

జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

బిచ్కుంద, మార్చి 16: రాజకీయ జీవితాన్ని ఇచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్ నమ్మక ద్రోహం చేశాడని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే అన్నారు. పుణెలో వ్యాపారం చేసుకునే బీబీపాటిల్‌కు ఎంపీగా రెండుసార్లు అవకాశం ఇచ్చింది కేసీఆరేనని గుర్తుచేశారు. బిచ్కుందలోని ఆయన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారం కోసమే బీబీపాటిల్ బీజేపీలో చేరారని, బీఆర్ఎస్ నాయకులను మభ్యపెడుతూ, తప్పుదోవ పట్టిస్తూ పార్టీలోకి చేర్చుకుంటున్నారన్నారు. బీజేపీలోకి మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే చేరుతారని తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని, అధికారం కోసం, ఆస్తులను కాపాడుకునేందుకు పార్టీలు మారే వ్యక్తిని కాదని, గెలిచినా.. ఓడినా కార్యకర్తలకు అండగా ఉంటానని అన్నారు. రానున్న కాలంలో కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో నాయకులు నీలూ పటేల్, శశాంక్ పటేల్, గఫార్, మొయిన్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే షిండే

ఎస్సెస్సీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నిజాంసాగర్, మార్చి 16: మండలంలో 18వ తేదీ నుంచి నిర్వహించే ఎస్సెస్సీ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ అమర్‌సింగ్ తెలిపారు. నిజాంసాగర్ పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను ఆయన శనివారం పరిశీలించారు. మండలంలోని నిజాంసాగర్, మహ్మద్‌నగర్, అచ్చంపేట మోడల్ స్కూళ్లలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, మొత్తం 442 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని, 21మంది ఇన్విజిలేషన్ విధులను నిర్వహిస్తారని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లుగా అమర్‌సింగ్, హరిసింగ్, తిరుపతిరెడ్డి, డిపార్ట్‌మెంటల్ అధికారులుగా మధుసూదన్, బాలచందర్, వెంకటేశాన్ని నియమించారు.

ఉపాధి పనుల పరిశీలన

పెద్దకొడప్‌గల్, మార్చి 16: మండల కేంద్రంలో కూలీలు చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఇన్‌చార్జి ఎంపీవో సూర్యకాంత్ శనివారం పరిశీలించారు. పనులపై కూలీలకు అవగాహన కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. అంతకుముందు ఆయన గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏపీవో సుదర్శన్, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ

ఎల్లారెడ్డి, మార్చి 16: మండలంలోని గండిమాసానిపేట పాఠశాల ఎస్సెస్సీ విద్యార్థులకు హెచ్ఎం రాజులు శనివారం హాల్ టికెట్లను పంపిణీ చేశారు. ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరమణ, దేవేందర్, సుభాష్, సాయిలు, ప్రకాశ్, అతిక్, విజయ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

మల్లయ్యపల్లిలో ఆరోగ్యమేళా

ఎల్లారెడ్డి రూరల్, మార్చి 16: మండలంలోని మల్లయ్యపల్లి గ్రామంలో శనివారం ఆరోగ్యమేళా నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పీ సుష్మ, ఆరోగ్య సిబ్బంది కలిసి గ్రామస్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు పూలవ్వ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

వివరాలను వెల్లడిస్తున్న సీఐ సత్యనారాయణ

పిట్లం, మార్చి 16: మండలకేంద్రం పిట్లంలోని మారే డు చెరువుకట్టపై ఈనెల 13న జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఇందుకు సంబంధించిన వి వరాలను బాన్సువాడ రూరల్ సీఐ సత్యనారాయణ పిట్లం పోలీస్‌స్టేషన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. హత్య కేసులో పిట్లం గ్రామానికి చెందిన నిజ్జని మోహన్‌ను నిందితుడిగా గుర్తించామని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా అతడిని పట్టుకొని విచారించగా.. నేరాన్ని అంగీకరించాడని చెప్పారు. అతడిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించామని తెలిపారు. సమావేశంలో పిట్లం ఎస్సై నీరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

బాజిరెడ్డికి సన్మానం

ఎల్లారెడ్డి, మార్చి 16 : నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను నాగిరెడ్డిపేట జడ్పీటీసీ మనోహర్ రెడ్డి హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ఇంట్లో శనివారం సన్మానించారు. ఆయనకు శాలువా కప్పి సత్కరించారు.

బాజిరెడ్డిని సన్మానిస్తున్న మనోహర్‌రెడ్డి

తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

అధికారులతో సమీక్షలో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతా రావు

నిజాంసాగర్, మార్చి 16: జుక్కల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు శనివారం సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని 161 గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు ఉంటాయని అధికారులు గుర్తించారు. ఇబ్బందులు ఉన్న గ్రామాల్లో 38 బోరుబావులు వేయాలని ఆదేశించారు. పైప్ లైన్లు, ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. వారం రోజుల్లో ఏ గ్రామంలో కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈలు అరవింద్, శ్రీకాంత్, నియోజకవర్గంలోని ఆయా మండలాల ఏఈలు సుమలత, నయీం, గణేశ్, రాచప్ప, రవళి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..

మద్నూర్, మార్చి16: మద్నూర్ తహసీల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మార్కెట్ కమిటీ ఆవరణలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మద్నూర్ ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం పెడుతున్నామని, త